# పిచ్చి మనిషి

రచన: దేవీరమ

"వాళ్లొచ్చే సమయం ఐంది – నువ్వు తయారయావా విజయ."

వంట గదిలోంచి అమ్మ కేకకి –

"అమ్మా! అయిపోయానమ్మా ..." అన్నాను విసుగ్గా. ఓపాతిక సంబంధాలైనా వచ్చివుంటాయి. నన్ను చూడ్డానికి కాని ఒకటీ సెటిల్ కాలేదు. –ఇప్పట్లో ఆయోగం లేదంటే అమ్మ వినదు.

"విజ్జీ ...." అమ్మ పిలుపు మరీ సమీపాన, మెల్లిగా వినిపించగానే "వాళ్ళొచ్చారా" అమ్మా అన్నాను.

"ఆ... అ అబ్బాయి బాగున్నాడే నువ్వుకూడా చూడు"

అనహావంగా ... అని ఆతురతగా వెళ్ళిపోయింది. కాసేపటికి మామూలుగా నాకు పిలుపువచ్చింది. అప్పటికి చేతిలో ఫలహారం పళ్లెంపట్టుకుని ముందుగదిలోకి వెళ్లాను అబ్బాయివైపు చూడలని ఆతురత లేకకాబోలు–నేను అటువైపు చూళ్లేదు. పెద్దవాళ్ళు ఆ– ఈ మాటలు మాటాడుకున్నారు కాస్సేపు తర్వాత –

"నేను అమ్మాయితో మాట్లాడితే అభ్యంతరం లేదుకదా!" మాటలకి తలెత్తి అటువైపు చూశాను కాని– మళ్ళీ – ఎందుకో వూరుకున్నాను.... అబ్బాయి వెంట వచ్చినవాళ్ళు లేచి బైటకు వెళ్ళారు, కాస్సేపటికి నాన్న, అన్నయ్య కూడా వెళ్ళారు....

" నా పేరు ప్రభాత్ ... " మాటలకి తలెత్తి ముందుకుచూశాను. అమ్మన్నట్టు అబ్బాయి అందంగానే వున్నాడు. కొంచెం సన్నగావున్నా – రంగుఎరుపు ఎత్తు – బాగావున్నాయి. వేసుకున్న గుడ్డలు – చేసుకున్న ఫ్యాషన్ –ఆధునికంగా వున్నాయి.

" మీ పేరు? "

" విజయ " అన్నాను.

" చాలా బాగుంది . ఆపేరు నాకెంతిష్టమో! "

ఏమీ తోచక నవ్వాను.

" మేము తెలుగు వాళ్ళమే ... ఐతే నేను పుట్టింది పూనాలో. పెరిగింది గూడా అక్కడే– అందుకు మీకుతెలుగుతనం కొంచెం లోపించినట్టుగా వుంటుంది. నాపేరు కేమిలెండి – " ప్రభాత్ " అంటే మీకేంబాగుంటుంది, సరిగ్గా ఉదయం సమయంలోనపుట్టారని – ప్రభాత్ అని పెట్టేశారు మావాళ్ళు. "

" ——————— "

" మీరేం మాటాడ్డంలేదు... "

" నాపేరు విజయ అని ఎందుకు పెట్టారో నాకు తెలియదు. "

" భలేవారే .... ఇంకేదైనా మాటాడండి. "

" ఈతొందర్లో ఏంమాటాడాలో నాకు తోచటం లేదు " అన్నాను అప్రయత్నంగానే

" ఐతే సాయంకాలం ఏదైనాపార్కుకి వెళ్దాం .... మీవాళ్ల పర్మిషన్ తీసుకుని.... "

నేను సమాధానం ఏం ఇవ్వలేదు – ఈలోగా – ఇందాక బైటకువెళ్లినవాళ్ళు లోపలికి వచ్చారు

## 2

సాయంకాలం ప్రభాత్‌గారితో – మావాళ్ళు నన్ను పార్కులోకి పంపించడం నాకు చాలా ఆశ్చర్యంగా అనిపించింది. అబ్బాయి కట్నకానుకలు – అవి ఏవీ అడగలేదని – మావాళ్ళకి అబ్బాయిపై చాలా పెద్ద సద్భావం కలిగినట్టుంది – అతను చెప్పిందే – వేదవాక్యంలా పాటిస్తున్నారు.

పార్కులోగూడా – అతనే ఏవేవో మాటాడాడు. ముఖ్యంగా భార్యాభర్తల్లో దాపరికం ఉండగూడదని చాలా ప్లెయిన్‌గా –నిర్మలంగా – ఉండాలని – ఇంకా ఈ

లాటివే – ఏవేవోచెప్పి – "నాగురించి – మరేమైనా అడగాలనుకుంటే –అడగండి. చెప్తాను. " అన్నాడు.

" ఏమడగనూ? "

" ఏమైనా డబ్బు – ఆస్తి – చదువు – ఉద్యోగం... "

" అవన్నీ మావాళ్లే అడిగారు గదా? "

" హాబీసు, అలవాట్లు "

" వాటిగురించి తెలుసుకోవాలనిలేదు "

" ఎందుకు? "

" మీకు సిగరెట్ కాల్చే అలవాటుందనుకోండి – కాని నాకది ఇష్టంలేదు. అలాటప్పుడు – ఆ అలవాటును మీరు మానుకోగలరా? " మానుకోమని నేను మిమ్మల్ని అనడం సమంజసనీయమా! "

"సమంజసనీయం గురించి మీరు ఆలోచించకండి. మానుకోమంటే మాత్రం నేను మానుకో గలను. "

" ఐతే ఇంకా మంచిది "

" కాని మీకు ఇష్టంలేనివి – నేను మానుకోలేనివి వుంటే – "

" మనిషి దగ్గర అడ్జెషబిలిటీ అంటూవుంటే – ఈరకం పట్టింపులేవీ ఉండవనుకుంటాను .... "

అడ్జెషబిలిటీ ప్రతీచోట వుండదండీ... ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు – స్త్రీకైనా పురుషుడుకైనా అసలేవుండదు ... అన్నట్టు నా గతం గురించి మీకు ఏమైనా వివరాలు కావాలా? "

" భవిష్యత్తుగురించి ఏమైనా చెప్పగలిగితే చెప్పండి. "నవ్వుతూ అన్నాను. అతనూ నవ్వి

మనిద్దరికి పెళ్లి ఔతుంది. నా ఉద్యోగం హైదారాబాద్ కాబట్టి – ఇద్దరంకలిసి అక్కడ కాపురం పెట్టాము .... ఇంక..." అతనికేదోఅనబోయాడు. ఈలోపలే నేను " అంతవఱకుచాలు... ఇంకా చెప్తే జోశ్యంలా వుంటుంది. " అన్నాను.

" మీరు చాలా బాగా మాట్లాడారు " అన్నాడు.

క్రొత్తకదా – అలాగే అనిపిస్తుంది "

" మరి నామాటలేవీ మీకలా అనిపించలేదా! "

"నేనింకా పాతబడలేదుకదా! మీతో ఎంత ఫ్రీగా మూవ్ కాకపోతున్న ట్టున్నాను"

## 3

వారన్నట్టు మా ఇద్దర్కీ పెళ్ళైంది.

రేపే హైదరాబాద్‌కు మా ప్రయాణం.

ఈరోజు రాత్రికి ... శోభనం.

"విజయ్ ...." నాకు అతిసమీపానికి వచ్చి వారు పిలిచిన పిలుపుకు — చాలారకాలుగా కదిలిపోయాను నేను

"నన్నేమైనా అడగాలనివుంటే — అడుగు విజయ..."

"ఏమడగనూ?"

"నేను కేవలం నీమనిషిని.... ఎవరినీ ప్రేమించి ఎరుగను....నాకు ఇంకేవీ తెలియవు...."

నేను ఇంకాస్త వారికి దగ్గరకు జరిగాను...

"నువ్వు నా మనిషివేనా?" ఆతురతగా, అసహనంగా అడిగారు...

"జన్మజన్మలకి" అన్నాను. మనస్ఫూర్తిగా. వెంటనే — నన్ను తనకు అదుముకున్నారు వారు.

## 4

హైదాబాద్‌లో మేముండేది - చిన్నఇల్లు కానిపొందికగా అందంగావుంది ప్రత్యేకంగా అద్దెలకోసమే కట్టించారట అందుకు — ఆచిన్న ఇంట్లోనే — అన్ని రకాల సౌకర్యాలున్నాయ్ మేము వచ్చిన కొన్నిరోజులకి మా వెంట తెచ్చుకున్న పెట్టెలనీవిప్పి, ఇల్లంతా సర్దాం, ఆరోజు వారికి ఆఫీసు సెలవుకాబట్టి ఇంటో ఉన్నారు. పనిలో నాకెంతో సహాయకరంగా వున్నారు తాను మగమనిషి కాబట్టి ఫలానా పనులేచేయాలి. కొన్ని రకాలపనులు - కేవలం ఆడవాళ్లే చేసేవి అన్న నియమాలు లేకుండా, అన్నిపనుల్లో వారి సహకారంనాకుండేది. చాలా విషయాల్లో ఉన్నతమైన సంస్కారం—కొట్టచ్చినట్టు స్పష్టంగా కన్పించి ఆశ్చర్యంగా అబ్బురంగా, నిండుగా, తృప్తిగా అనిపించేది.

సాయంకాలమువరకు, ఇల్లు మొత్తం సర్దటం ఐంది నాపుస్తకాల పెట్టె మాత్రం ఓటి అలాగే ఉండిపోయింది. అవి మళ్ళీ ఎప్పుడైనా సర్దవచ్చు అను

కున్నాను. ఆమాట వారితో అంటే — " అబ్బే! రేపటిపని ఈవాళ చేసేయాలి. " అని ఆపెట్టె తెరచి — " నీకు నవలలు అంటే ఇంత ఇష్టమా. ఓ హో ఇన్ని నవలలే! "అన్నారు-ఒక్కొక్క నవలే పెట్టిలోంచితీస్తూ కొన్నిటివి పేజీలుకూడా తిప్పిచూస్తూ .... " ఇంటిదగ్గర పొద్దుపోయేదికాదు.... పెద్దక్కయ్య — అమ్మ — ఇంటిపనులు చూసుకునేవారు .. నాకేం పనికూడా ఉండేదికాదు. "

" అందుకని — ఈనవలలన్నీ చదివేదానివన్నమాట.... "

'చలం నవలలు గూడానా!'

'ఔను. అవి చాలా గొప్పగా ఉంటాయి...'

'రవీంద్రనాథ్‌టాగూర్... శరత్ ...'

"బెంగాలీసాహిత్యం ఎంత చదివినా- ఇంకా కొత్తగానే వుంటుంది"

"లత.. "

"విజయవాడగురించి ఉన్నదున్నట్టు రాస్తారావిడ— ఉన్న ఊరు విశేషాలు తెలుసుకోకపోతే ఎలా?"

"కోడూరు కౌసల్యాదేవి...."

"భాష తియ్యగా వుంటుంది."

"యద్దనపూడి..."

"భావాలు తియ్యగా ఉంటాయి...."

"ముప్పాళ రంగనాయకమ్మ..."

'గాఢాంధకారంలో— ఓ దివ్వె వెలిగించగలిగారావిడ..."

"అంటే —"

"ఏదోలెండి..."

"ఓ ఇంకా చాలా చాలాఉన్నాయి... డిటెక్టివ్‌సాహిత్యం... చారిత్రాత్మక నవలలు.. అభిసారికలు... ...నవల Good.... ఇంకా... ఇదే మిటి ఏదో లెటర్.... మన రైటింగ్‌లో ఉన్నట్టుందికదా..." మాటాడ్తో మాటాడ్తో వారు ఆగిపోయారు... నేను నవలలపై ఉన్న బూజు దుల్పుతూ... అల్మారాలు వాటిని సర్దుతోన్నాను....

"విజయా...." ఎంతోసేపటికి పిలిచారు....

"ఏమిటండీ..." అన్నాను వారివైపు తిరిగిచూడకుండానే...

"నువ్వు రాసిందే ఏదో ఉత్తరం ఉన్నటుంది .."

'ఉండనీయండి....'

'అంటే మళ్ళీ దాచిపెట్టమంటావా?'

'ఏముత్తరం?' కొంచెం విసుగ్గానే అటువైపు తిరిగిచూచాను. వారిచేతిలో— ఏదో చిన్న తెల్లకాగితం వుంది— నేను— అది ఏ ఉత్తరమో పోల్చుకోలేక పోయాను

"చదువుకుంటావా?" వారే అడిగారు....

"మీరే చదవండి—" అన్నాను.

వారు నావైపు ఓమారు అదోలా.... క్రొత్తరకంగా చూచి... 'ఊఁ విను' అని— ఉత్తరం చదవసాగారు...

"అంకుల్! దయచేసి ఎప్పటిలా నాకు పుస్తకాలు పంపిస్తోఉండండి. నాకు ఓ పదిరూపాయలుగూడాకావాలి. నన్ను మీకూతురిగాభావిస్తారని ఆశిస్తాను...మిగతా పన్నీ మరచిపోండి, విజయ్ "

ప్రళయమా.... భూకంపమా... ఏదో ఈ రకం వస్తోన్నట్టు కంపించి పోయాను.... కాళ్ళు తల తిరిగి .. మనిషినే అదోలా ఐపోతోన్నదాన్నలా... ఎంతోప్రయత్నంమీద నన్ను నేను సంభాళించుకుంటున్నాను—

"విజయ్..." వారు పిలిచి— 'ఈ ఉత్తరం నువ్వు రాసిందదేనా?" అడిగారు...

"ఔను—" అన్నాను....

కొంచెంసేపాగి వారు— 'నేను కాస్సేపలా బైటకు వెళ్ళి వస్తాను' అని నా సమాధానం ఐనా వినకుండా— ఉన్నపళంగా లేచి వెళ్ళిపోయారు.... సాయం కాలం సినిమాకి వెళదాం అని— వంట తొందరగా ముగించాలని— తానుగూడా సహాయం చేస్తాననిఅన్నవారిల్లా అన్నీ మరచి అలాగే వెళ్ళిపోయారు.... నాకు ఏదో కంపరం బయలుదేరింది. ఐనా దాన్ని అణుదుకుంటూనే— వస్తువులన్నీ సర్ది సినిమా సమయానికే వంట పూర్తిచేసి— వారికోసం నిరీక్షిస్తో కూర్చున్నాను— సమయానికే వారొచ్చారు ఐతే— తనకి ఒంట్లో బాగా లేదని— 'సారి' చెప్పి— వెళ్ళి పడుకున్నారు దగ్గరకు వెళ్ళటానికి నాకు ధైర్యం చాలటంలేదు... ఊరుకున్నా. భోజనం అప్పుడు— "ఆరోగ్యంగా లేదన్నానుకదా' లని రెండుముద్దలు తిని లేచారు, బల వంతంచేసి తినిపించాలని అనిపించినా— అలా చేయలేకపోయాను. రాత్రి పడుకో బోయేముందు— ఎక్కడ పడుకోవాలో తోచలేదు. వారి ప్రక్కలో పడుకుంటే

ంకా కోసం వస్తుందేమో... విడిగా ప్రక్క పర్చుకుంటే— "ఎందుకలా పడు కున్నావంటే!" ఏం సమాధానం చెప్పను! పడగ్గదిలోన టేబుల్ ముందు కుర్చీలో కూర్చున్నాను. ఎంతో సేపటికి—

'నువ్వు పడుకోవా?' వారడిగారు.

"నిదురరావటంలేదు..."

"ఇలారా నా దగ్గరకు..." పిలిచారు... వెళ్ళగానే

"నువ్వు లేకండా నేనుండగలనా? నా తరంకాదు— నా తరంకాదు..." అంటూ— ఆవేశంగా— నన్ను తనకు అదుముకున్నారు

... ... ... ....

"విజయా నువ్వింత సుఖాన్ని నాకందిస్తోంటావ్! ఈ ఋణమంతా నేనెట్లా తీర్చుకోగలనని..." వారి ఉద్రేకం తారస్థాయి అందుకుంటున్నప్పుడు— ఈ మాట లన్నీ అన్నారు రోజులానే.... ఆ తర్వాత స్నానాలగదిలోకివెళ్ళొచ్చాక, నేనంటూ అక్కడ ఉన్నట్టే తనకు తెలియనట్టు.... ఒక్కమాటయినా మాటాడకండా ఇంకో వైపు ముఖం చేసుకుని పడుకున్నారు. రోజూ ఐతే... ఆ తర్వాతగూడా ఓ అరవ గంట ముచ్చట్లు చెప్పేవారు ... తమాషాతమాషావి.

నాకు ఎంత ప్రయత్నించినా నిదురరాలేదు... ఎంత వద్దు కూడదు అను కున్నా, 10 ఏళ్ళ గతంలోకి వెళ్ళింది మనస్సు. అప్పటికి నాకు పదేళ్ళుంటాయి. ఆరవక్లాసు చదివేదాన్ని. నా క్లాసు పుస్తకాలుగాని, పెన్సిలు, రబ్బరుగాని అవస రం ఉన్నప్పుడు— అమ్మతో చెపితే— "జ్యోతీ స్టోర్సు అంకుల్ ని అడిగి తీసుకపో— సాయంకాలం డబ్బు పంపిస్తామని— ఇప్పుడు పనిలో వున్నాను" అనేది ఆ రక ముగా ఆ అంకుల్ తో పరిచయం అభివృద్ధి ఐంది. ఆయన స్టోర్సుకి వెళ్ళినప్పుడల్లా నాకు కావాల్సిన వస్తువుతోబాటు ఓ పిప్పరమెంటు— ఇచ్చేవాడు— అతని స్టోర్సుకి వెళ్ళటం— యెంతో ఉత్సాహంగా ఉండేది అతనోరోజు, మా ఇంట్లో ఏదైనా పోర్షన్ ఖాళీగావుంటే— మీ అమ్మని అడుగు విజయ— మా ఆవిడ వస్తోంది. నాకు చిన్న పోర్షన్ కావాలి" అన్నాడు. అమ్మతో ఆ విషయం చెపితే— "వచ్చేనెలకైతే— ఖాళీ ఔతుందని చెప్పు" అంది. ఇంకోనెలమీద— ఆ అంకుల్, ఆయన భార్య సుశీలాంటి, వాళ్ళ పిల్లలు మా ఇంటికి వచ్చారు. వెనకపోర్షన్ లో ఉండేవారు. క్రమంగా మా కుటుంబంతో— వాళ్ళ కుటుంబానికి సన్నిహితం ఏర్ప డింది. సుశీలాంటి— పచ్చళ్ళు— ఫలహారాలు పంపించేది. అమ్మ ఇంట్లో ఏదైనా

కూరగాయలు పండినవి. ఇచ్చేది. ఒకరింట్లో పనికి— ఇంకొకరి సహాయం ఉం డేది. అంకుల్ తన పిల్లలని— దగ్గరకు తీసుకొని ముద్దు పెట్టుకున్నట్టుగా నన్ను ముద్దుపెట్టుకునేవారు ఓసారి నేను స్టోర్సుకు వెళ్ళినప్పుడు— లోపలివైపు అంకుల్ ఒక్కరే ఉన్నారు. నేను బయటినించి పిలుస్తో లోపలికి వెళ్ళేసరికి ధోవతి ఊడి పోయి ఉంది— తొడలమీద ఏదో పట్టీ వేసుకుంటున్నారు... 'ఏమైంది అంకుల్' అడిగాను. "కురుపు అయింది— బెల్డోనా వేస్తోన్నాను...." అన్నారు... 'అయ్యో! అక్కడయ్యిందా?" అన్నాను.... ఊఁ ఇంకా ఇక్కడగూడా" అంటూ ఇంకా పైవరకూ చూపించారు, పొరపాటున చూపిస్తోన్నట్టు— తనకు తెలియకండానే— అదెదో జరిగిపోతోన్నట్టు చూపించారు. నాకు యెంతో అసహ్యంగా వుంది. కాని ఆసక్తిగాగూడా.... చాలా సేపు అలాగే చూస్తోఉండిపోయాను.... అతను దగ్గరకు పిల్చుకుని గట్టిగా ముద్దుపెట్టుకున్నాడు... కాని ఆ ముద్దు ఇదివరకటిలాలేదు... ఆ రోజు నాకు రెండు బిస్కట్లు, రెండు చాక్‌లెట్స్‌గూడా ఇచ్చి— "రేపుగూడారా" అని చెప్పాడు. ఇంకోరోజు వెళ్తే నన్ను స్టోర్సులో లోపలివైపు లాక్కుపోయి, "నాకింకా కురుపు తగ్గలేదు చూడు" అని మళ్ళీచూపించి "ఫరవాలేదు ముట్టిచూడు అన్నాడు. ఆ రోజు 2 అణాలుగూడా ఇచ్చాడు.... అప్పటికి నాకు 11 ఏళ్ళు. క్రమంగా నాతో— ఏవేవో చేయించుకోవటం, నాకు చేయటం. ప్రతిఫలంగాఅన్నట్టు తనకు తోచినవి నాకిచ్చేవాడు. నాకు అదో అలవాటు ఐపోయింది అతనిదగ్గరకు వెళ్ళకండా ఉండలేకపోయేదాన్ని. నన్ను అనుభవించడానికి చూచేవాడుగాని, నాకు కొంచెం బాధ కలగగానే— భయపడి వదిలేసేవాడు. నాకు పద్నాలుగుఏళ్లు వచ్చిన రోజుల్లో ఓసారి— 'నేను చెప్పినట్లు వింటే 10 రూపాయలిస్తాను— సినిమా చూడొచ్చు. డిటెక్టివ్ ఇస్తాను.... ఇదో ఈ పత్రికలో చూడు వాళ్ళు ఎలా చేసు కుంటున్నారో...." ఈ రకంగా ఏవేవో మాయమాటలు చెప్పి— నన్ను అనుభ వించినంత పనిచేసాడు. నాకు మరీ నొప్పిగా అనిపించగానే అతన్ని తోసి— బయ టకు పరుగెత్తుకునిపోయాను. ఇంటికి వెళ్ళాక నేను చేసినపని చాలా చెడ్డదని— తప్పని— అనిపించసాగింది. అప్పటికి కొంత యోచించగలిగే శక్తి వచ్చింది ఏమ యినాసరే ఇంక స్టోరుకు వెళ్ళగూడదు అని నిశ్చయం చేసుకున్నాను అతను ఇచ్చే డబ్బుమూలాన నా ఖర్చులు పెరిగిపోయిఉన్నాయి, నా అవసరానికి డబ్బులేక పోతే— క్లాసులో ఎవరిదగ్గరైనా అప్పుతీసుకుని— మళ్ళీ అంకుల్‌ను అడిగి యిచ్చే దాన్ని. క్లాసు అమ్మాయి— డబ్బుగురించి పీక్కు తినటం మొదలుపెట్టినప్పుడు

అంకుల్‌కు ఉత్తరం రాసాను. ఆరూపాయలు పంపించమని– పుస్తకాలకి బాగా అలవాటుపడ్డాను. కాబట్టి పుస్తకాలు పంపించమని రాసాను అప్పట్నించి మళ్ళీ వెళ్ళదల్చలేదు కాబట్టి– అవనీ: మర్చిపొమ్మని నన్ను కూతురిగా భావించమని రాసాను... ఐతే అంకుల్‌కు ఆ ఉత్తరంగూడా పంపించలేదు. ఆ రకం పుస్తకాలు చదవటం మానేసాను. ఏదోవిధంగా క్లాసుఅమ్మాయి ఇప్పుతీర్చి– ఆ విధమైన ఖర్చుల మానేసాను. అతను వచ్చి నన్ను మాటాడించేవాడు– స్టోర్సుకి రావడం లేదని– రమ్మని– మరీమరీ పిలిచి వెళ్ళేవాడు.... కాని ఆ మాటల్నిగూడా పట్టించు కోవటం మానేసాను. మరీ అవసరంపడి– తప్పనిసరైనప్పుడు– ఒక్కటి, అర మాటాడేదాన్ని అంతే అతన్ని దుయ్యబట్టడంగాని, ఇంట్లో ఎవరితోనైనా చెప్పటం గాని– ఎందుకో నాకు అనవసరంగా అనిపించాయి– ఈ మార్పు నాలో యెందుకు కలిగిందో నాకు తెలియదు. నాకు మరీ బాధకలగటంవల్లనో—— లేక అతనిమీద, అసహ్యం పుట్టొ.... లేదా– నన్ను మంచిమార్గంలో పెట్టేవారు ఎవరు లేనికారణాన నాగురించి నేనే యోచించుకుని ఈ నిర్ణయానికి వచ్చానోగాని.... ఆ నిర్ణయం ఇంక మారలేదు కొంచెంసేపటికోసంగూడా ఆవ్యక్తిగురించి – ఆలోచించాలని అనిపించదు. ఐతే ఆ రోజు– అప్పుడు రాసిన ఆ ఉత్తరం ఏదో నవలలో ఉండి పోయి ఈ రోజు– ఇప్పుడు వారి చేతుల్లో పడింది.

## 5

"విజయా.... విజయా..." వారి పిలుపుకి మేలుకున్నాను.

"ఆఫీసుకి సమయం ఔతోంది– వంట ఇంకా ఆరంభం చేయలేదునువ్వు" వారి మాటలకు ఆతురతగా లేచి– పనిలో జొరబడ్డాను భోజనమై ఆఫీసుకి వెళ్తోన్న ప్పుడు——

'నీకేమైనా డబ్బు కావాలా?" అడిగారు. ఇన్నిరోజుల్లో, ఎన్నడూ ఈమాట అడగలేదు.

"ఎందుకూ?" అన్నాను ఆశ్చర్యంగా.

"బాగుంది– సంసారంకోసం" అన్నారు– బలవంతంగా నా చేతిలో పది రూపాయల కాగితం ఉంచుతూ... ఇల్లుదాటబోయినవారల్లా మళ్ళీ ఆగి——

"నీకేదైనా పుస్తకం కొనుక్కురానా?" అడిగారు.

"వద్దు ఇంట్లో బోలెడు పనుంది–" అన్నాను నవ్వుతూ.... కాని వారు

వెళ్ళిపోయాక, నిన్నటి ఉత్తరాన్ని వారు మరిచిపోలేదని అనిపించాక. తలుపులు మూసుకుని లోపల కూర్చుని ఏడ్చాను. దేవతలాటి మనిషికి నా మూలాన బాధ కలుగుతోందికదా అని

సాయంకాలం వారు ఆఫీసునించి ఇంటికివచ్చేప్పుడు — నాకోసం "స్వీట్ హోమ్" నవల 2 భాగాలు, పువ్వులది పెద్ద పొట్లాం, బాలాజీబజ్ రింగ్‌నించి ఏవో స్వీట్స్ తెచ్చారు. ఆ మిఠాయిదుకాణం— అక్కడ— పేరుగలదట...

వచ్చిన్నించి రాత్రి పడుకోబోయేవరకుగూడా ఏవేవో మాటలు ముచ్చట్లు చెప్పారు. కాని ప్రతిమాట చాటున, గుప్తంగాబాధ, వ్యథవ్యక్తమవుతూఉండినాయి మాటలసందర్భంలో వారన్నారు.

"ఎంతో అదృష్టవంతులకుగాని ఇల్లు స్వర్గంగా, ఇల్లాలు దేవతగా దొరకవు అని.

"అదృష్టవంతులకుకాదు— సమర్థులకి అవి రెండూ దొర్కుతాయి" అన్నాను వారు నావైపోమారు— చూచి కొంచెం ఆగి— "ఔను నువ్వన్నదీ నిజమే—" అన్నారు.

రోజులు గడిచిపోతున్నాయి ఇలాగే....

1, 2 సంవత్సరాలు గడిచిపోయాయి. మేము సుఖంగా ఉన్నామని అనలేను విచిత్రవిధానంలో గడుస్తోంది మా సంసారం. ఆసారి దీపావళి పండుగకి అమ్మవాళ్ళనించి రమ్మని ఉత్తరంవస్తే— నేనే వద్దన్నాను ఇక్కడ ఈ చిన్న ఇంట్లో వారి సన్నిధిలో దొరికే ఆనందం, తృప్తి, ఈ ప్రపంచంలో ఇంకెక్కడా దొరకవనిపించి, అవి పోగొట్టుకోవటం ఇష్టంలేక అలా అన్నాను. పండుగకి నాకు కొత్త తీర తీసుకొచ్చారు. నేనే మావారికి ఆనాడు తలంటి స్నానం చేయించాను. ఇద్దరంకలసి— భగవంతునికి పూజచేసి, వండుకుతిని, మ్యాట్నీకి పిక్చర్‌కు వెళ్ళి అలాగే— రాత్రిభోజనం హోటల్లోచేసి— లైటింగ్‌కూడాచూచి, ఇంటికి తిరిగివచ్చాం. చాలారోజులతర్వాత వారు ఎంతో ఉత్సాహంగా కనిపించారు. పెళ్ళయిన మొదటిరోజుల్లో ఉండే నిర్మలత్వం కనిపించింది వారిలో.... మొత్తం మీద— ఆ రోజు పండుగసుఖాన్ని పంచుకుని బాగా అనుభవించాం... పడుకొనబోయేముందు— మంచంనిండా పువ్వులు చల్లారువారు. "పువ్వులన్నీ చల్లేసారా?" అడిగాను—

"ఉహూ— ఇంకా ఉన్నాయి" అని మిగతావి— నామీద గుప్పిమ్మరిస్తో "దీపా

వశినాడు లక్ష్మీపూజ చేస్తారేమోకదా... నేను— నా గృహలక్ష్మికి పూజచేస్తున్నాను. అన్నారు. ఈ క్షణాలు ఇలాగే ఆగిపోతే బాగుండుననిపించింది. కాని ఆ క్షణం గడిచిపోయినట్టుంది— "విజయా" పిలిచి వారు "ఈ జీవితం ఎట్లావుంది నీకు?" అడిగారు.

"చాలా గొప్పగావుంది" అన్నాను.

"నాకూ తృప్తిగా, ఆనందంగానేవుంది, కాని ఏదో చిన్న లోపం. మానసిక మైన చిన్న వ్యధ" అన్నారు.

"————"

"అదిగూడా లేకండా ఉండాలనిపిస్తోంది"

"————"

"మాటాడవేం విజయా?"

"చిన్నచిన్నవాటిగురించిగూడా పట్టించుకుంటే ఎట్లా?" అన్నాను బలవంత గానే నవ్వుతూ....

"తమాషా కాదు విజయా... నిజంగా చెబుతున్నాను. నాకుతెలుసు— నువ్వు నాముందు— ఏమీ దాచవని.... పైగా భార్యాభర్తలమధ్య అరమరికలేవి ఉండడం నేను ఎంతమాత్రం సహించను" వారు మనిషే అదోలా మారిపోయి మాటాడు తున్నారు.

"ఇప్పుడు ఈ మాటలన్నీ ఎందుకండీ... ఏమైందని....' అన్నాను వారు ఏం అడగబోతారో తెలిసినా, తెలియనట్టు....

"నీకాఉత్తరం రాసిన అంకుల్ ఎవరు?'

ఉత్తరం ఏమిటి, అంకుల్ ఎవరూ అని అడగాలనుకున్నాను కాని— నాకే నచ్చక— యధార్థం చెప్పాను

'అతను మా యింటి వెనగభాగంలో అద్దెకుండేఆయన."

"పేరేమిటి?"

"పూర్తి పేరు తెలియదు— మూర్తి అంటాము..."

"ఓహ్ అతనా! ధోవతి, కంటిఅద్దాలు, ఖద్దరుషర్టు..."

"ఔను..."

"అతనిదగ్గర నువ్వు డబ్బు ఎందుకు తీసుకునేదానివి?"

"నేను తీసుకోవటం ఏమిటి... అతనే నాకివ్వాల్సిఉండి..." దాచాను.

"అంటే..."

"వస్తువులు తీసుకుని– వందరూపాయలిస్తే– చిల్లరలేక– తర్వాత ఇస్తానని అన్నాడు– ఆ డబ్బే అమ్మ అడిగితే– ఉత్తరంలో రాసాను' నాకు చేతనైనంత గట్టిగా అబద్ధం ఆడాను.

"అతను నీకు పుస్తకాలు ఎందుకు తెచ్చిచ్చేవాడు"

"ఒక్క ఇంట్లో ఇంటున్నవాళ్ళకు ఆ కాస్త ఒకరికి ఒకరి సహకారం ఉండదా? ఐనా ఆ ఉత్తరం రాసి ఓ 12, 13 ఏళ్ళు గడిచిపోయివుంటాయి. ఇప్పుడు ఆ వివరాలన్నీ మీరు అడిగితే ఎట్లా? అ చిన్న వయసులో– రాయగల్గి రాయలేకరాసినవచ్చిన ఉత్తరం" అన్నాను.

"మరీ అంత చిన్నవయస్సుకాదు విజయా నీది... అంత చిన్నవయస్సే గాని ఐతే– నన్ను మీ కూతురిలా భావించమని అడిగేదానివికాదు.... నిజంచెప్పు నామీద ప్రమాణంచేసి– నిజంచెప్పు నీకూ అతనికిగల సంబంధం ఏమిటి? మన ప్రేమమీద– మన ఈ కలయికమీద– ఒట్టేసి– నిజం చెప్పాలి విజయా... దాచావంటే నేను ఎంతమాత్రం ఒప్పుకోలేను... నువ్వు అబద్ధం ఆడుతున్నావనితెలిస్తే బహుశః చచ్చిపోతానేమోకూడా...."

"అప్పటికి నాకు చాలా చిన్నవయస్సండీ" ... భయంపట్టుకుంది నాకు

"ఆ... ఆ— Good ... ఐతే..."

"ఆ మూర్తి అంకుల్ మంచిమనిషికాడు..."

"ఏం చేసాడు ... నిన్ను– చెప్పు– భయంలేదు– నిజం చెప్పు– నిన్ను రమ్మన్నాడా.... తనతో కలియమన్నాడా?'

"ఊఁ"

"మరి నువ్వేంచేసావ్..." గబగబా అడిగారు.

"నేనేం చేయలేదు–"

"పోనీ వాడేం చేసాడు..." ఆతృతపడుతూ అడిగారు.

"బలవంతం చేసాడు–"

"బలవంతంచేస్తే– నువ్వు అల్లరెందుకు చేయలేదు?' గర్జించారువారు...

"నాకు తోచలేదు– నా తప్పయింది–'

"నిన్ను పాడుచేసాడావాడు!?" దిశలు దద్దరిల్లాయి అనిపించింది నాకు....

"మాటాడవేం?"

"ప్రయత్నం చేసాడు..."

వారు నన్నలాగే మంచంమీద వదిలి— బైటకువెళ్ళిపోయి— ఆ రాత్రి ఏ రెండుగంటలకో ఇంటికి తింగివచ్చారు. అంతవరకు నేను టేబుల్ముందున్న కుర్చీలో కూర్చున్నాను— నిదురరాక.

"ఇంకా నువ్వు నిదురపోలేదేం?" రాగానే పల్కరించారు నన్ను. "నిదుర రాలేదు" అన్నాను.

'పడుకుందువుగాని రా" పిలిచారు.

వెళ్ళగానే— ఓ పాపాయిని దగ్గరకు తీసుకున్నట్లు— తీసుకున్నారు నన్ను. ఎంతోసేపు వారికళ్ళవెంట నీరు కారిపోయింది— ఆమీదట— "నాకీ విషయం ముందే ఎందుకు చెప్పలేదు విజయా?" అడిగారు.

"నా చిన్నతనంలో— ఎవరో పాపాత్ములు చేసినపనికిగూడా— సంజాయిషి నేనే ఇచ్చుకోవాల్సివుంటుందని తెలిస్తే— ముందే ఆ విషయాన్ని చెప్పేదాన్నేమో!" అన్నాను.

"చెప్పేదానివికాదు.... ఇంకా జాగ్రత్తగా ఉండేదానివి" కసిగా అన్నారు వారు.

నేను సమాధానం ఏమీ యివ్వలేదు

"వాడంటే— యిప్పటికీ నీకు ఇష్టమేనా?"

"అతనంటే— నాకు యెప్పుడూ అసహ్యమే..."

"అసహ్యమే ఐతే— అతను అనక— "వాడు" అనేదానివి"

అంతబాధల్లో— దిగుల్లోగూడా— నాకు నవ్వొచ్చింది.

"నేనంటే— నీకంత నవ్వులాటగావుందా? ఐతే విను విజయ్.... నువ్వు మీ ఊరికి వెళ్ళిపో...."

"తెల్లవారాక చూద్దాం..." అన్నాను.

వారివైపునించి సమాధానం ఏంరాలేదు— నిండా రగ్ కప్పుకొని పడుకున్నారు కాస్సేపటికి వారు నిదురపోయారు. నాకు నిదురరావటంలేదు. నా జీవితం, నా భవిష్యత్తుగురించి యోచనలు వస్తోన్నాయి. ఈ దుమారం విసిరి విసిరి తుఫానై, నా జీవితనౌకని ముంచివేయదుగదా! తగని భయం.... ఐనా ఏదో మొండిధైర్యం మళ్ళీ ఎంతోసేపటికి చిన్న కునుకు వచ్చిన అనిపించింది. అప్పుడే— నిద్దర్లోనే నన్ను

దగ్గరకు తీసుకుని గట్టిగా కౌగలించుకున్నారు... ఆ కౌగిట్లోకి నా శరీరం వెళ్ళగానే ఎక్కడి చీకట్లు అక్కడ తొలగిపోయినట్టుగా అనిపించింది.

తెల్లవారి నేను నిదురలేచేసరికి బాగా పొద్దెక్కింది. ఆదరాబాదరా మంచం మీదినించి లేవబోతోంటే— నా కొంగు పట్టుకొని "అప్పుడే ఎక్కడికి?" అడిగారు వారు. "బాగా పొద్దయింది. వంటచేయాలికదా!" అన్నాను. "ఈ పూటకి హోటల్ భోజనం— ముందిలారా...." తనమీదికి లాక్కున్నారు నన్ను.

'నీకు బాగా తెలిసిపోయిందికదూ— నువ్వులేకుండా నేనుండలేనని... ఔనా విజయా?" అడిగారు. నేను సమాధానం ఏమీ ఇవ్వలేదు వారే మళ్ళీ— "నేను కోపంలో ఏమైనా అంటే— నువ్వేం మైండ్ చేయకు విజయా... నన్ను వదలిపెట్టి నువ్వెక్కడికీ వెళ్లొద్దు— నువ్వు లేకపోతే నాకు సాగదు—" అన్నారు ఎంతో అమాయకంగా... నేను వారి రెండుచేతుల్ని తీసుకుని నా కళ్ళకద్దుకున్నాను. ఓ వారంపదిరోజులు— ఇలాగే మిశ్రమంగా గడిచిపోయాయి. ఓరోజు అమ్మనించి ఉత్తరం వచ్చింది. క్షేమసమాచారాలు ఆ ఈ మాటల తర్వాత— 'మూర్తి అంకుల్ గూడా నిన్ను బాగా గుర్తు చేస్తోంటాడు" అని రాసింది. ఆ మాటలు వారి కంట్లో పడనేపడ్డాయి. "వాడంతగా గుర్తు చేస్తోన్నప్పుడు నువ్వెళ్ళకపోతే ఏంబాగుంటుంది— వెళ్ళు" అంటూ తాను బయటకువెళ్ళి, ఏ రాత్రికో ఇంటికి తిరిగివచ్చారు. ఆ రాత్రి భోజనంలేదు— మా యిద్దరికీ నిదురరాలేదు. తెల్లవారి నేను వంటచేసినా వారు భోజనముచేయలేదు. ఆఫీసుకి ఉపవాసంగానే వెళ్ళారు— వెళ్తోన్నప్పుడు— కొంతపైకం టేబిల్ మీద ఉంచుతో—

" 11 గంటలకి ఎక్స్‌ప్రెస్‌బస్‌ఉంది ... వెళ్ళు— నీకు డబ్బేమైనా అవసరం ఐతే నాకు ఉత్తరం రాస్తోండు— పంపుతాను " అంటూనే వెళ్ళిపోయారు నేను అవేమీ పట్టించుకోకుండా— వెళ్లి మంచంమీద పడుకున్నాను. వారలా మాటిమాటికి వెళ్ళిపొమ్మనగా ఇంట్లో ఉండటం— అసహ్యంగానే అనిపించింది. కాని ఆమాటలు అంటున్న వ్యక్తి ఏ రకం బాధకి గురై ఆ మాటలు అంటున్నారో— తెలిసినప్పుడు కడుపంతా తరుక్కుపోయింది. వారిగురించి ఇంకా యోచిస్తో— అలాగే నిదురపోయాను.... తిరిగి సాయంకాలానికి వారొచ్చి తలుపులు బాదినప్పుడుగాని— మెలకువ రాలేదు. నేను వెళ్ళి తలుపులు తెరవగానే, "నువ్వున్నావా?" అడిగారు ఆదోలా... నేను దగ్గరకువెళ్లి వారి కోటు అది సవరిస్తో— "ఊఁ ఉన్నాను" అన్నాను. ఏమనిపించిందోవారికి వెంటనే నన్ను— బలంగా కౌగలించుకుని— ఊపిరి

సలపని విధానంలో– ముద్దుపెట్టుకున్నారు... ఆ రాత్రింతా మా యిద్దరికీ బాగా సుఖపడ్డానికి కీలకం ఐంది. మళ్ళీ మధ్య కొన్నిరోజులు బాగానే గడిచిపోయాయి– ఆదివారంనాడు– పెద్దన్నయ్య, అన్నయ్యవెంట – మూర్తి అంకుల్ వచ్చారు మా యింటికి– అంకుల్‌ని చూడగానే– పై ప్రాణాలు పైకి పోయినట్టుగా అనిపించింది నాకు... వారు అక్కయ్యకు విష్ చేశాక, నన్ను అంకుల్‌ను– మార్చిమార్చి చూడ సాగారు... "ఆ ఏమమ్మ విజయా, అంతా కులాసేనా, ఎట్లా సాగుతోంది– నీ కొత్త సంసారం... ఏమంటున్నారు మీవారు– ఊం పెళ్ళయి వచ్చావంటే– అంతే ఇహ– మళ్ళీ రానేలేదేం! ఔనులే ఆడపిల్లల సంగతే అంత—" మూర్తి అంకుల్ మాటలకి–

"రావాలనే అనుకుంటున్నాను కాని..." అని ఏదో మాటవరసకి అనబోతు న్నాను– ఈ లోపలేవారు–

మీరు వెళ్ళేముందు తీసుకవెళ్ళరుగాని" అన్నారు. అంకుల్‌తోనే... అన్నయ్య అమ్మ, నాన్న, వదిన వాళ్ళగురించి ఆ ఈ మాటలు చెప్పి, 'సినిమాకి వెళదామమ్మా వంటపని తొందరగా పూర్తిచేసుకో" అన్నాడు. నేను రానన్న విష యాన్ని ఎంతో బలవంతంమీద– అంగీకరించాడు అన్నయ్య. వారినిమాత్రం ఏ కారణంమీద వదలలేదు. ముగ్గురుకలిసే మ్యాటినీకివెళ్ళారు. కాని వీరు నాల్గున్నరకి ఇంటికి తిరిగివచ్చారు. అదివరకే నా వంటపని పూర్తికాపటంవల్ల తలదువ్వుకొని– సబ్బుతో ముఖం కడుక్కొని– నుదుట కుంకుమ పెట్టుకుంటున్నాను. 'నీ ముసాబు పూర్తయిందా– ఇంకా బాగా అలంకరించుకో– వాడికి నచ్చొద్దూ" అన్నారు. వచ్చి రావడంతోనే నేను వారివైపు ఆశ్చర్యంగా చూస్తే ఇంకోవైపు ముఖం తిప్పు కున్నారు.

" ఈ రకంగా మాట్లాడం మీకు తగ్గటుగా లేదు " అన్నాను.

" నీకు తగ్గటుగా వుందికదా..."

" లేదు. నాకు తగ్గటుగాకూడాలేదు. "

" వాడు వచ్చింది చూస్తున్నా. మనిషివే మారిపోయావు. వాడంటె అంత అసహ్యం అన్నదానివి – వాడితో అంత సభ్యతగా మర్యాదగా "మీరు – మీరు" అని ఎట్లామాట్లాడగలిగావు – వాళ్ళు ఇంటికి ఎందుకురానిచ్చావు? "

" నాకు అతనిమీద ఏదో ఉందని మీకనుమానం. మీగురించి మీకైతే స్పష్టంగా తెలుసుకదా .... ఎప్పుడు మీరు 'వాడువాడు' అనేవారు. మరీ ఎందుకంత

మర్యాదగా మాటాడారు. అతనిగురించి తెలిసినా యింటికి ఎందుకు రానిచ్చారు — అతనితో కలిసి సినిమాకిగూడా — ఎందుకువెళ్ళారు? " సాంఘిక మర్యాదకోసం "

" మరి నేను ఆసంఘంలోని మనిషినేనని ఎందుకనుకోరు? " ఈసారి వారు సమాధానం ఏం ఇవ్వలేదు — తలుపులు తెరచుకుని బైటకు వెళ్తోంటే మీరు— నేను— ఆపి '' అన్నయ్య భోజనానికి వస్తాడుకదా — మరి మీరు లేకపోతే — ఏం బాగుంటుంది " అన్నాను — మళ్ళీ ఏరాత్రికో తిరిగివస్తారేమోనని .... కాని వారాపినా ఆగకుండా — వెళ్ళి మళ్ళీ తొందర్లోనే తిరిగివచ్చారు. అన్నయ్య వాళ్ళు వచ్చేసరికి మామూలుగానే వున్నారు. ఐతే భోజనం అప్పుడు మాత్రం వారు — అన్నయ్యతో " విజయని మీ వెంట తీసుకెళ్ళండి " అన్నారు. అన్నయ్య ఆశ్చర్యపోయి — వెంటనే మళ్ళీ సర్దుకుని— " నేనే అడగాలనుకుంటున్నాను. '' అని ఇంకేదో అనబోయాడు. ఈలోపలేనేను — "ఇప్పుడు కాదన్నయ్య — రెండురోజులు పోయాక వస్తాను." అన్నాను ఆతురతగా ' లేదండి — మీఇంటికి తీసుకువెళ్ళండి — ఆమె ఆరోగ్యం బాగా లేదు. నేనుచెప్తే వినటంలేదు. " చాలా సమయస్ఫూర్తితో అబద్ధం ఆడారువారు, వెంటనే మూర్తి అంతగా గట్టిగా నవ్వుతూ ... ఉహుహు నాకు అర్థం ఐందిలే ఏమనారోగ్యమో! ఐతే నువ్వు రాక తప్పదు. విజయా ... రావాల్సిందే '' అన్నాడు. నామనస్సు ఉయ్యాల ఊగినట్టుఊగుతోంది, వారు మధ్యలోనే భోజనం చాలించి — తిని చెయ్యి కడుక్కోవటానికి— పంపుదగ్గరకు వెళ్ళిపోయారు. అన్నయ్య నావైపు ఆశ్చర్యంగా చూశాడు '' ఈయన ఆరోగ్యం గూడా బాగుండటం లేదన్నయ్యా — అందుకే — రెండురోజులాగి వస్తానంటుంది. " అన్నాను.

"' నీయిష్టం అలాగే — " అన్నాడు అన్నయ్య.

## 6

అన్నయ్య వెళ్ళిపోయిననాడు రాత్రి— ఇల్లు మళ్ళీ నరకం అయిపోయింది.

నువ్వు రాక తప్పదు—అని వాడన్నాక నువ్వింకా ఇక్కడ ఎందుకున్నావు" అని సాగదీసారువారు.

" మీరు ఆడినమాటలకి ఏం అర్థంలేదని — యోచిస్తే మీకే తెలుస్తుంది " అన్నాను

" షటప్ " అన్నారు ఎన్నడూ లేనంత కోపంగా .... వారిని వారి మనస్సు మరీ హింస పెడుతున్నట్లు అర్థమై బాధ కలిగిందినాకు, ఇంకోరోజు —

విజయా నువ్వు ఇంట్లో ఉండటం నాకు చాలా బాధాకరంగాఉంది, ఈబాధని నేను భరించలేకపోతున్నాను. ” అన్నారు,

“ నేను వెళ్ళిపోతే — మీకీబాధ ఉండదా? ”

“ బహుశ. ఇంతగా ఉండకపోవచ్చు —”

“ మీరు స్పష్టంచేసుకుని చెప్పండి. నేను వెళ్ళిపోవడంవల్ల నిజంగా మీకు సుఖంగా ఉంటే – తప్పకుండా వెళ్ళిపోతాను. – ఎవరైనా మనశ్శాంతితో ఉండటం మంచిదే కదా ” అన్నాను. వారు అప్పుడేం అనలేదు. రెండు రోజుల తర్వాత

“ నేను కొంచెం మనశ్శాంతిగానైనా ఉండాలంటే – ఒంటరిగా ఉంటేనే పరిష్కారమవుతుంది ” అన్నారు. ఈ 5, 6 రోజులు నావైపు కన్నెత్తిగూడా చూడ లేదు. వారు.

అలాగే రేపు వెళ్తాను అన్నాను.

వెంటనే తలెత్తి వారు నావైపు చూశారు. ఆచూపును తప్పించుకున్నాను నేను.

ఆ రాత్రి నేను ఎటుతిరిగితే అటు తిరిగారునాతో. కాని నన్ను పలకరించ లేదువారు. నేను వెళ్ళటం వారికి యెంతో బాధకలిగిస్తోందని అర్ధంఔతోంది. కాని ఏంచేయను.... వారే వెళ్ళిపొమ్మంటున్నప్పుడు!

వారికి సగ్గా వండుకోవటం చేతగాదు. హోటల్ భోజనం సరిపడదు. పైగా ఒంటరితనం అదో బాధ... యెంత యిబ్బంది పడతారో అని కొట్టుకుంటోంది మనస్సు.

పడుకోబోయేముందు– "రేపుదయం ఎక్స్‌ప్రెస్‌కి వెళతాను" అన్నాను... కొంచెం ఆగి 'ఊఁ' అన్నారువారు ఆ రాత్రంతా నేనూ నిదురపోలేదు. వారూ నిదురపోలేదు. నేను మరీ ఉదయంతోనే లేచి– సూటుకేస్‌లో సామాను సర్దుకుని– అన్నం, చారు, కూర వారికోసం చేసి ఉంచాను. బెడ్‌మీద వారు అటు యిటు మసల్తోన్నారు. పని ఐపోయాక వెళ్ళి స్నానం కానిచ్చుకొనివచ్చి– వారిని లేపి— "బస్‌కి టైం ఔతోంది" అన్నాను.

"బస్‌వఱకు నేను వస్తాను" అని గుడ్డలు మార్చుకుని–

"రిక్షా తెస్తాను" అని నా ముఖంలోకి చూచారు అదోలా.

నా కళ్ళలోకి నీళ్లురాకుండా– నాకు ఏడుపురాకుండా నన్ను నేను బాగా కట్టు దిట్టం చేసుకున్నాను. కొంచెంసేపటికి— "రిక్షా వచ్చింది" వారి మాటలు వినిపిం

చాయి... నేను భగవంతునిపటందగ్గరకువెళ్ళి నమస్కరించి— వంగి వారి పాదాలకుగూడా నమస్కరించాను. అప్పుడు వారు— తమ రెండుచేతుల్నీ— వెనక్కికట్టుకుని— ఓ చేత్తో ఇంకోచేతిని గట్టిగా పట్టుకున్నారు. 'టైం ఐపోతోందాది రండయ్యా' బయటినించి రిక్షావాడి కేక... నేను సూట్‌కేసు తీసుకుని బయటకు వెళ్ళిపోతోన్నాను వారి చెల్లెలు ప్రభ— ఆమె కొడుకు కూర్చున్న రిక్షా వచ్చి మా యింటి ముందాగింది. వారు ఆత్రుతగా ఆ రిక్షా దగ్గరకువెళ్ళి—

"ఒదే ప్రభా నువ్వా ఇంత అకస్మాత్తుగానా...' అని ప్రభ చేతిలోనించి పాపాయిని తీసుకుని నాకిచ్చి, 'నువ్వు లోపలికి పద విజయా' అంటూ ఆమె సూటుకేసు— మిగతా సామానులు— ఆ రిక్షాలోనించి అందుకుని— కిందపెట్టారు— నాకోసం వచ్చినరిక్షా మనిషి అల్లరిచేస్తోంటే— "చూస్తోన్నావ్ కదయ్యా బంధువులు వచ్చారు. ఊఁ నువ్వెళ్ళు" అని రిక్షా అతనిచేతిలో చిల్లర ఉంచి— పంపించారు. వారు యెంతో ఆనందంగా చెల్లెలిని తీసుకుని లోపలికివచ్చారు. "వదిన ఎక్కడికి వెళుతోందన్నయ్యా?" ప్రభ అడిగింది వారిని— "వాళ్ళ ఊరికి" అన్నారు వారు.

"ఎందుకూ?"

"నువ్వెందుకు వచ్చావు?" నవ్వుతూ అన్నారువారు. కాని ప్రభ ముఖం బాగా సీరియస్‌గా ఐంది. ఇంకాస్సేపటికే ప్రభ కళ్ళలోనించి నీరు కారిపోసాగాయి 'ఏడుస్తోన్నావెందుకమ్మా ఊఁ?" వారు ఎంతో ఆందోళనగా, ఆత్రుతగా ప్రభ కన్నీటిని తన ధోవతి అంచులతో తుడిచి— లాలనగా అడిగారు

"తర్వాత చెబుతానులే" అంది. ఏడుస్తోన్న తన కొడుకుని సముదాయిస్తో. భర్తకి ఆమెకు మధ్య ఏదో తగవు వచ్చి వుంటుందనుకున్నానునేను. వారు ఆఫీసుకి వెళ్ళకుండా సెలవుపెట్టుకుని ఇంట్లో ఉన్నారు పిల్లవాడికి తలంటి స్నానం చేయించి పాలుపట్టి పడుకోబెట్టి— తానూ స్నానంచేసి వచ్చింది ప్రభ. అందరం కూర్చుని భోంచేశాక— తీరుబడిగా కూర్చున్నాం— అప్పుడు వారడిగారు ప్రభని— 'ఊఁ చెప్పు ఏం జరిగింది... వెంటనే చెప్పు— నేను చాలా అసహనంగా ఉన్నాను' అన్నారు.

'నీ స్నేహితుడు కేశవ్ నేను ప్రేమించుకున్నాంగదా!" అంది

"ఇప్పుడా సంగతి ఎందుకూ! కులాలు వేరని— మనవాళ్ళు వాళ్ళవాళ్ళు ఒప్పుకోలేదుకదా— ఇప్పుడు వాడిక్కడ భూపాల్లో వున్నాడు— చక్కగా ఇంకో అమ్మాయిని చేసుకుని— నువ్విక్కడ పెళ్ళిచేసుకుని— పాపాయినికని— హాయిగానేవున్నావు ఇప్పుడు వాడి సంగతి ఎందుకు? ఎప్పటిదో 4, 5 ఏళ్ళనాటి సంగతి..." వార

న్నాను— [illegible]

'ఇది నాకు పాతసంగతి— అక్కరలేనిది కాని వారికి అలాకాదు— జీవన్మరణ సమస్యలు—" ప్రభ అంది

'ఫూలిష్‌నెస్—" వారన్నారు వెంటనే. కొంచెం ఆగి మళ్ళీ వారే— "ఐనా అకస్మాత్తుగా ఈ సంగతి ఎందుకు వచ్చిపడింది?" అడిగారు ప్రభని.

'వాని స్నేహితులు ఎవరో చెప్పారట— కేశవ్ ప్రేమించిన ప్రభ నీకు చిన్నారి అని."

"ఊఁ ఐతే ఏమైంది" వారడిగారు.

సంభాషణంతా వారిద్దరిమధ్యలోనే జరుగుతోంది. ప్రభ సమాధానం ఏం ఇవ్వలేదు. వారే మళ్ళీ.

'ప్రేమించుకోవడం తప్పటనా?" అడిగారు వెటకారంగా నవ్వుతో.

'ఒకరిని ప్రేమించి ఇంకొకరిని పెళ్ళిచేసుకోవటం— క్షమించరాని నేరమట'

'అతను ఎవరినీ ప్రేమించలేదటనా?"

'లేదట...'

'బైటపడివుండదు... ఐనా ఈ రోజుల్లో ఆ ఎమోషన్ రానిదెవరికి... లేట్‌మ్యారేజస్‌లో అన్నీ ఈ గొడవలేకదా" వారి మొదటిమాటకి నవ్వొచ్చింది కాని ఆపుకున్నాను. వారే మళ్ళీ 'ఐనా ప్రేమించినట్టు నువ్వెందుకు ఒప్పుకున్నావు ఆ విషయాలేవీ నాకు తెలియవని అనలేకపోయావా?' ఈ రకం గొడవలు సంసారంలో రాకుండా ఉండాలంటే— కొన్నయినా అబద్ధాలు ఆడకపోతే సాగదమ్మా ప్రభా" అన్నారువారు. నేను ఏదో మాటాడబోయి ఊరుకున్నాను.

"నా తప్పేం లేనప్పుడు అబద్ధాలు ఎందుకాడాలన్నయ్యా" అంది ప్రభ.

"నిజమే అనుకో కాని...' నసిగారువారు.

'మా సన్నిహిత— ఉత్తరాలవరకే అని నీకైతే తెల్సుకదా?'

'ఊఁ'

"ఈ మాట వారు నమ్మరు. ఇంకా ఏమేమి జరిగాయో అసలు నీ కారెక్టరే మంచిది కాకపోవచ్చు— అందుకే ప్రేమించిన ప్రియుడు వదిలివేసాడు— అంటారు' ఏడుస్తూ చెప్పింది ప్రభ.

"తన భార్యగురించి అంత హీనంగా— యోచించటానికి— నీ భర్తకు సిగ్గేయలేదా?' వారడిగారు.

'ఈ భర్తల మనస్తత్వాలే అంత ప్రభాతన్నయ్యా భార్యదగ్గరికి వచ్చేసరికి ఎంత నీచంగనైనా— హీనంగానైనా మారిపోతారు" అంది.

వారు చాలా సేపటివరకు మాటాడలేదు.

'నన్ను తల్లిగారింటికి వెళ్ళిపొమ్మని— తనదగ్గర ఉండాల్సిన అవసరం లేదని— వెళ్ళగొట్టారు..." కన్నీళ్లు తుడుచుకుంటూ అంది ప్రభ.

'వెళ్ళగొట్టడానికి వాడెవడూ— ఆ ఇంటిపై వాడికెంతో— నీకూ అంతే అధికారం వుంటుంది' ఆవేశంతో ఊగిపోతూ వారన్నారు.

'విడాకులిస్తారట నాకు'

"చర్మం చీల్చేస్తామనిచెప్పు" కోపానికి తట్టుకోలేకపోయారు.

"వీడు నా కొడుకుకాడు ఎవరికి పుట్టాడో— వాడు నువ్వు వెళ్ళిపొండి. అని ఇంట్లోనించి తోసేసారు' ఆ తర్వాత నోట్లోంచి శబ్దం రాకండా కొంగు గుక్కుకుంది ప్రభ నా కళ్ళలోకిగూడా నీళ్ళొచ్చాయి.

'వాడసలు మనిషా! పశువా!! ఈ రకం వేషాలు వేస్తే— ప్రాణాలుదక్కవని చెప్పలేకపోయావా? వారి ఆవేశానికి భయపడిపోయి 'ఈ రకం విషయాల్లో ఆవేశం తెచ్చుకోవద్దండి.... స్థిమితంగా యోచిద్దాం—' అప్రియత్నంగానేఅన్నాను నేను. వారు నా వైపు చూచి... ముఖం ఇంకోవైపుకు తిప్పుకున్నారు. కాస్సేపటికి మళ్ళీ వారే 'ప్రభా! నువ్వు నిశ్చింతగావుండు— నిన్ను, నీ కొడుకుని— నేను చూచుకుంటాను నేను బ్రతికిఉన్నంతకాలం నీకు ఏ దిగులు అవసరంలేదు. నువ్వసలు అక్కడికి వెళ్ళాల్సిన అవసరంలేదు. వెళ్ళకు- ఏంచేస్తాడో చేయని— నిన్ను అన్నివిధాల నేను చూచుకుంటానమ్మా" అన్నారు— చెల్లెలిమీద మమకారంతో వారు ఏమీ ఆలోచించకుండానే మాటాడుతోన్నారు గబాగబా.

'అన్నివిధాల అంటే?' నేనే అడిగాను వారిని.

'కూడు— గుడ్డ- అబ్బాయి చదువు ఇవన్నీ చూచుకోగలను; అసలు మా ఆస్థిలో ప్రభకుగూడా ఓ భాగం ఇస్తాను ప్రభ బతకలేదా? ఈ మహాపురుషుడే కావాలా దానికి' అన్నారు ఎంతో ఆవేశంగా...

'ఈ అవసరాలు తీర్చుకోలేకే- బ్రతకలేకే ప్రభ అతన్ని పెళ్ళాడి— అతని దగ్గరికి వెళ్ళిందా?' అడిగాను.

'ఐతే ఏం చేయమంటావ్! నా చెల్లెల్ని నమ్ము, మాకు దయాభిక్షపెట్టి దాస్ని ఏలుకో అని— అతని కాళ్ళపకు బ్రతిమాలాలంటావా?" వారు ఇంకేదో అన

బోతున్నారు మధ్యలోనే ప్రభ- 'ఎవరూ ఏం అడగాల్సిన అవసరంలేదు- ఐనా ఎందుకడగాలి!? ఈ కాలానికి ఆకాస్త ఉత్తరాలు రాసుకోనంత పవిత్రంగా ఎవరూ లేరు. ఉండరు- అదే ఓ పెద్ద అపరాధంకింద జమకడితే- ఎవరేం చేస్తారు నాకు చెప్పు వచ్చు- షార్టుహాండ్ వచ్చు స్టెనోగా కొంతకాలం పనిగూడా చేసాను. ఇప్పటికీ ఉద్యోగం సంపాదించుకుని- నేను నా పాప బతగలం ఆ బుద్ధిలేనిమనిషి దయా దాక్షిణ్యాలు ఎవరూ కోరటంలేదు. కోరం" అంది. ప్రభ ఆవేశాన్నిచూచి వారి ఆవేశం కొంచెం తగ్గుముఖంపట్టింది.

"ఇప్పుడు బాధలో, ఆవేశంలో ఉన్నాం. ఈ విషయంగురించి యోచించ వద్దు, నాల్గురోజులుపోనీ, స్థిమితంగా యోచిద్దాం" అన్నాను నేను.

"ఏం స్థిమితం వదినా? వట్టి అనుమానపుమనిషి ఎప్పుడూ ఇంకో దృష్టి తోనె నన్ను చూస్తోంటారు. ఆ రకం మనిషిపై మనకు గౌరవం, ప్రేమ, అభిమానం ఏం కలుగుతాయి?' వద్దు చాలా దూరంగా ఉండటమే నయం. అసలు నేనక్కడికింక వెళ్ళను ఇంట్లోనించి వెళ్ళిపొమ్మని తోసేసాక మళ్ళీ వెళ్ళేందుకు నేనేం ఆదికాలంనాటి పతివ్రతనుకాను" అంది.

ఆ రోజంతా- ప్రభ తన భర్త గురించే ఏవేవో చెప్పింది. ఆ మాటలతోనే రోజు గడిచిపోయింది. తర్వాత ప్రభ కొడుకుతో- ఆనందమైన కాలక్షేపం జరిగింది. సాయంకాలం, వారు, నేను, ప్రభ సినిమాకివెళ్ళొచ్చాం ప్రభకొడుకు థియేటర్లో ఏం అల్లరిచేయకపోవడం నాకు చాలా ఆశ్చర్యంగానే అనిపించింది. "వాడికి తెలుసు థియేటర్లో అల్లరి చేయకూడదని" అ ది ఇంటికి వచ్చాక నవ్వుతూ ప్రభ.

రాత్రిపూట ప్రభకి ముందుగదిలో ప్రక్కపరిచాను. అందరం ఒక్కచోటనే పడుకుందాం అంటే- ఒప్పుకోలేదు ప్రభ "ఏం నన్ను రేపే సంపించటానికా ఏం?" అంది నవ్వుతోనే అందాక మా గదిలో మేము పడుకున్నాం వారు మంచంమీద పడుకుని- పై కప్పుకేసి చూస్తో ఏదో ఆలోచిస్తోన్నారు. కాస్సేపాగి నేను-

"నేను రేపు వెళ్ళిపోనా?" అడిగాను ఉదయం వారు ఉండమని స్పష్టంగా అనందే; ప్రభని చూడగానే నేనే ఉన్నాను కాబట్టి.

"నీ యిష్టం" అన్నారువారు.

"మీ యిష్టంకోసం వెళ్తున్నాను... నాకిష్టంకాదు."

"————"

"మళ్ళీ ఆకస్మాత్తుగా "వెళ్ళిపో"— అనగానే అప్పుడు వెళ్ళిపొమ్మం

టారా?"

"ఇప్పుడు నేను చాలా బాధలో వున్నాను విజయా! నన్ను విసిగించకు... ప్రభ జీవితం ఏమైపోతోందో! ఏమో!

"________"

"ఎప్పుడో చిన్నతనంలో— తెలియని అవస్థలో— ఎవరికో ప్రేమలేఖలు— రాసినంతమాత్రాన— ఆ విషయం భర్తకి చెప్పటంలో— అర్థం ఏమైనా మితిమీరిన తెలివితక్కువతనం కాకపోతే!" వారన్నారు నాతో....

"చెప్పమని బలవంతం చేసివుంటాడు భర్త.... భయపెట్టివుంటాడు— నిజం చెప్పకపోతే— ప్రాణాలు తీసుకుంటాననిగాని అన్నాడేమో!"

"చస్తే చావని— ఇప్పుడు దీనికి వచ్చి దిగదా తిప్పలూ అమ్మకు, నాన్నకు తెలిస్తే ఎంత బాధపడ్తారు. ఊళ్ళోవాళ్ళు ఏమనుకుంటారు!! అన్నట్టు నువ్వు గాయంమీద కారంచల్లటంలేదుగదా" అన్నారు.

"లేదు" అన్నాను. ఐనా మళ్ళీ వారింకేం మాటాడలేదు. నేను వెళ్ళనా, ఉండనా— యోచిస్తో నిదురపోయాను. మానసికమైన దిగులువల్ల— శరీరంగురించి పట్టించుకున్నట్టులేదు వారు, నాకు దూరంగానే నిదురపోయారు.

మూడు నాల్గు రోజులు, ప్రభకు సంబంధించిన విషయాలతోనే గడిచిపో యాయి. ప్రభతో వారన్నారు. 'ఈ విషయం గురించి— అమ్మ, నాన్నలకి తెలపకు— వృద్ధాప్యంలో వాళ్ళకి మళ్ళీ ఈ బాధగూడా ఎందుకు! మనకు చేతనైన విధానంలో మనమే ఏదైనా పరిష్కారం చేసుకుందాం. అంతవరకు నువ్వు నాదగ్గరవుండు— కావాలంటే అమ్మకు ఉత్తరం రాయి— ఏదో సందర్భం చూపించి— దానికోసం కొన్నిరోజులవరకు అన్నయ్యదగ్గర ఉంటున్నానని" అని. ప్రభ "అలాగే" అని ఒప్పుకుంది. ఈలోగా మా అమ్మనించ ఉత్తరం వచ్చింది. 'నీ ఆరోగ్యం బాగా లేదట - మూర్తి అంకుల్‌గూడా అంటూఉంటాడు. ఏలాగైనా వీలుచేసుకుని నాల్గు రోజులకోసం వచ్చిపో" అని. నేను ఉత్తరం చదువుకోవటం ఐపోగానే 'ఎవరు రాసారు ఏం రాసారూ?" అడిగారునారు. 'అమ్మ రమ్మని రాసింది" అన్నాను.

"ఏదీ ఇలాతే" అని ఉత్తరం చదివి— "నువ్వు అక్కడికి వెళ్ళటానికోసం వాడు బాగానే ప్రయత్నం చేస్తోన్నాడుగదా— మరి వెళ్ళవెందుకూ?" అన్నారు అదోలా ముఖంపెట్టి.

"నన్నారకం మాటలనకముందు— ఆ చోటనే ప్రభనెందుకూహించు

కోరు?" అడిగారు. అనుకోకుండానే.

"నోర్ముయి. పద్మిభకు నీకూ పోలికేమిటి దాన్ని ఎవరూ బలవంతం చేయలేదు— దాన్ని చెరిపివేయడానికి ప్రయత్నించే దమ్ములెవరికి లేకుండినాయి... నీలాగా అడ్డమైనవాళ్ళ శరీరాలన్నీ చూస్తేకూర్చోలేదది" అన్నారు అపరిమితమైన కోపంతో—

"ఆవిషయం ఆమె చెప్పాలి. మీరు కాదు. మాఅన్నయ్యాని అడిగితే — నాగురించికూడా ఇంతఆవేశంగా అనుకుంటాడు ఇంకెవరినైనా అడిగితే మీగురించి గూడా ఏమైనా బైటపడొచ్చు." అన్నాను

"ఈడియట్! నాసహనాన్ని పరీక్షిస్తున్నావ్! ప్రభ ఇంట్లోవుందని పూరుకుంటున్నాను." అన్నారు చాలా తగ్గుస్థాయిలో మహా కోపంగా

"ముందు భార్యతో ఎలామాటాడాలో తెల్చుకోండి, నేను మీా పనిమనిషినీ కాదు. ఈడియట్ గిడియట్ అంటే పడడానికి" ఎంత ప్రయత్నించినా నాకోపం అదుపులోకిరాలేదు."

"నీటోటి దానికిగూడా ఇంత తల బిరుసా! ఐతే వెంటనే ప్రయాణంకట్టు నాయింట్లో మరో క్షణం ఉండటానికి వీలు లేదు"

"ఇంతకన్నా మీరు చెయ్యొచ్చేదేమిటి?" అన్నాను. గదిలోనించి బైటకు వస్తూ. ఇంకోరోజు చాలా నిశబ్దంగాను ఇంట్లోనుంచి బైటపడ్డాను. నేను వచ్చే ముందు ప్రభ 'నాకు ఒంటరిగా ఏం తోచదు వదినా! నువ్వు తొందరగా వచ్చేయి' అంది. మాగొడవ గురించి అమ్మకేం తెలియదు.

రెండు మూడు నెలలైనా అమ్మవాళ్ళ దగ్గర్నుంచి కదలక పోయేసరికి వాళ్లు ఏమని అడగలేక వూరుకోలేక బాధపడసాగారు, వారినుంచి ఉత్తరంముక్కకూడా రావడంలేదన్న సంగతి గమనించినట్టు — ఇంకా ఊరొక్కలేనప్పుడు—

"ఏమిటిరా తల్లీ! వి ష య ం ఏమిటి?" అడిగారు అమ్మనాన్న కలసి.

"నేనుఇక్కడ ఉండటం మీకు భారంగానైతే లేదుకదా?" అడిగాను.

"భారంకాకపోయినా అసంతోషంగా—దిగులుగావుంది" అన్నారు. నాన్న

"నాకు వారికి మధ్య పోట్లాట వచ్చిందినాన్న"

"ఎందుకమ్మా?" ఇద్దరు ఒక్కసారే అడిగారు.

"ముందు వినండి — ఆలుమగల పోట్లాటమధ్య ఎవలొచ్చినా అదింకా పెరుగుతుందేకాని — పరిష్కారం కాదని —మీరైతే ఒప్పుకుంటారుకదా?"

" ఔననుకో ... కాని చూడు "

" ఇన్నేళ్లు పెంచారు. ఓనాల్గురోజులు ఓపిక పట్టుకోలేరా! "

" అయ్యో! అదికాదుతల్లీ ..." బాధగా నాన్న ఏదో అనబోయారు.

నాన్నా! మీరు బాధపడొద్దు. నాగురించి మీరెవ్వరూ కల్పించుకోగూడా వద్దు నాన్న ... నాగురించి నేను చూసుకుంటాను. మీరు మాత్రం నన్ను తొందర పెట్టకండి. ప్లీజ్ నాన్న" ... అన్నాను. నాన్న ఏమనుకున్నారో- అక్కడినుండి లేచి వెళ్ళిపోయారు. కాసేపటికి అమ్మగూడా వెళ్ళిపోయింది. అన్నయ్యకు నాస్వభావం తెల్సును - ఏం కల్పించుకోలేదు. ప్రభ దగ్గర్నించి మాత్రం - వారానికి నాల్గురోజులకు ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి. మీ యిద్దరిమధ్యగూడా ఏదోపోట్లాటే నడుస్తోవుంటుంది, కాని ఇంకా ఎంతకాలం! మధ్య నన్ను బోర్ కొట్టేస్తున్నావు ఏమైనా కల్పించుకుని — నువ్వు వచ్చేయి వదినా! " మొన్నటి ఉత్తరంలోరాసింది.

నేను వచ్చిన నాల్గు నెలలకి వారినుంచి ఓ ఉత్తరం వచ్చింది. అందులో-

" విజయ: ఏం చేసినా మనిద్దరం కలిసి ఉండలేమని తేలిపోయింది. ఆవిషయాలేవీ నేను మర్చిపోలేను. అవి జ్ఞాపకంగా - నీతో ఉండలేను పోతే నేను ముసలి వాణ్నికాను ఇన్నిన్ని రోజులు భార్యకు దూరంగా ఉండటం నాకుసాధ్యం కావడం లేదు. అందుకు — నాకు నీనుంచి విడాకులుకావాలి. నేను కొన్ని కాగితాలు పంపిస్తాను, వాటిమీద సంతకంచేసి పంపుతావని ఆశిస్తాను,

ప్రభాత్ అనిరాసివుంది. ఆ ఉత్తరం చదివాక నా కంటికి నీటిచుక్కరాలేదు మనస్సులో చిన్నఎత్తు బాధ కలగలేదు. మనస్సు రాయి ఐపోయిందో ఏమో!

ఆ ఉత్తరానికి నేనేం సమాధానం ఇవ్వలేదు.

వారంపదిరోజులకి వారే వచ్చారు వారు కళ్ళలోపడగానే ఎందుకో ఎక్కడలేని దుఃఖం ముంచుకవచ్చింది. వారితో ఏకాంతం కావాలని.... వెంటనే వారిని తీగలా పెనవేసుకోవాలని- విపరీతవిధానంలో మనస్సు ఆతృత పడసాగింది. వారికి అల్లుడికి జరిగే మర్యాదలు- అన్నీ జరిగాక... రాత్రికి- వెనకగదిలోపడక వేసాను అమ్మ చెపితే. విధిగా నేనుగూడా ఆ గదిలోకే వెళ్లాల్సి వచ్చింది. నేను కనిపించగానే వారు-

"నీకు మొన్నటి ఉత్తరం అందలేదా?" అడిగారు.

"అందింది" అన్నాను. వారి ఆరోగ్యంగురించి ప్రభగురించి అడగాలను కున్నదాన్నల్లా...

"మరి ఈ గది– ఈ ఏర్పాట్లన్నీ ఏమిటి?"

"అమ్మావాళ్ళకి తెలియదు–'

"ఎందుకు చెప్పలేదు.... సాధ్యమైనంత తొందరగా వాళ్ళతోగూడా చెప్పటం మంచిదని నీకు తెలియదా?"

"పరిభగురించి అత్తయ్యవాళ్ళకి తెలియపర్చారా?" అని అడగ్గానే– "ఓహ్' అని ఊరుకున్నారు.

"నాకు విడాకులిచ్చి ఏంచేస్తారు?" నేనే అడిగాను.

"అదేంమాట! ఇంకో పెళ్ళి చేసుకుంటాను" ఇంకోవైపు ముఖంచేసుకొని అన్నారు.

"ఆమె వెనకాలగూడా ఏదైనా కథవుంటే–!?"

"ఇప్పుడు తెలిసిపోయిందిగా! పెళ్ళికన్నా ముందుగానే అడుగుతాను"

"అడుగుతే నిజం చెబుతుందని మీకేం తెల్సు. ఆమెకు ఓ అన్నయ్య ఉండొచ్చు. కొన్ని సందర్భాల్లో– అబద్దం అవసరం అని– పెళ్ళికన్నా ముందుగానే చెల్లెలితో చెప్పి ఉండొచ్చు. అలాటప్పుడు నిజం మీకెలా తెలుస్తుంది."

"అదీ ఒకందుకు మంచిది– నిజంవల్ల కలిగే అశాంతైనా తప్పుంతుది."

'తప్పదు– కలకదలేని మనస్సుకు– అప్పుడుగూడ అశాంతే ఉంటుంది, తీరా ఇంకో పెళ్ళి చేసుకున్నాక మీకనిపించవచ్చు. విజయకి చిన్నతనంలో ఎవరో చెరచడానికి ప్రయత్నం చేసారని... తెలియని అమాయకతలో అలా జరిగిందట కాని ఈమె... మనస్ఫూర్తిగానే ఎవరినైనా– ఎన్నెన్నిరోజులో అనుభవించిగూడా ఉండొచ్చుకదా.... ఇలా జరగడానికిగూడా అవకాశం ఉందికదా అని... ఈ రకపు యోచనలన్నీ– యోచించగలదు మీ మనస్సు "

'ఈపాటి యోచించలేకే నిన్ను వదులుకుంటున్నానా? పదేళ్ళ పిల్లని పెళ్ళి చేసుకుంటాను'

"అప్పుడు ఆ పిల్ల విజయ ఔతుంది మీరు మూర్తి అంకుల్ ఔతారు"

అంతకు తప్ప పనికిరాదమ్మాయి అదీ మూడు నాల్గు ఏళ్ళు ఓపికపడితే చాలు..."

'మీరు ముసలివారుకాదని– మొన్నటి ఉత్తరంలో రాసారుకదా... మరి మూడు నాల్గు ఏళ్ళవరకు..."

'నేను మగమనిషిని. నాకు ఎన్నో సౌకర్యాలుంటాయి. నేను ఏంచేసినా

నన్ను అడిగేవారుండరు."

'వేశ్యలదగ్గరకు వెళతారా?"

"ఔను" కసిగా అన్నారు.

"వెళ్ళలేరు. ఆ విషయంలో మీకు పట్టింపులేకపోతే— నన్నింతగా సాధించేవారుకాదు. ఎందరో అనుభవించిన మనిషిని— మీరు తాకలేరుగూడా— మీకీ బలహీనతవుంది. ఐనా మీరేంచేసినా— సాగుతుందని ఎట్లా అనుకుంటున్నారు. ప్రభ భర్త చర్మం ఒలిచేస్తానని, ప్రాణాలు దక్కవని— మీరు ప్రభతో అనలేదా? పైగా అతను మనిషా పశువా అన్న సందేహంగూడా మీకు కలిగింది'

"ఈ రకంగా నువ్వు నన్ను ఒప్పించి, నావెంటవచ్చి— నాతో కాపరంచేద్దామని అనుకుంటున్నావా?"

"అలాకాదు. ఏదైనా ఓపని చేయకన్నముందు— దాని బాగోగులు గురించి అన్నిరకాలుగా యోచించాలి. చేసాకకాదు.... పెళ్ళి తర్వాత నన్ను వదుల్చుకోవటానికి మీకు ఎంత ఇబ్బందిఔతుందో చూడండి. ఇదే పెళ్ళికన్నా ముందైతే— క్షణంలో తేలిపోయేదికదా.....

వారు చాలా సేపు నిశ్శబ్దంగా వుండి.... ఎంతోసేపటికి.

"విజయా! నువ్వంటే ఇష్టంలేకకాదు.... నువ్వు మంచిదానివికావనికాదు. కానిఏమి చేయనూ... నన్ను ఆ భావన పిశాచంలా పట్టుకునిపీడుస్తోంది విజయా... క్షణంగూడా నేను స్థిమితంగా ఉండలేకపోతోన్నాను..." వారు ముఖం దాచుకుని బోర్లాపడుకుని బాధపడసాగారు. నా మనస్సు కొట్టుకలాడసాగింది. వారినాబాధనించి తొలగించగలిగితే బాగుండునని— పీకుతోంది హృదయం.... వారిదగ్గరకు వెళ్ళి నేను కొంచెం ఐనా మిగలకుండా వారిలో కలిసిపోగలిగితే— "నువ్వు—నేను" అన్నభేదం తొలగిపోయేదికదా.... చెడయినా, మంచయినా— ఇద్దరికీ ఒక్కటి అయ్యేదికదా అనిపిస్తోంది. కాని ఏంచేయను నేను—!? వారు విడాకులు కోర్తోన్నారుకదా ... దగ్గరకు వెళ్ళి అపార్థం చేసుకోరానన్ను.

"విజయా.... అదంతా అబద్దమని— తమాషాకు— నువ్వు కల్పించే చెప్పావని— చెప్పు విజయా...." వారి కంఠం బొంగురుపోయి వినిపించింది.

నేనేం మాటాడలేదు దగ్గరకు వెళ్ళి, మంచంమీద కూర్చుని వారి తల, వీపు నిమిరాను. అంతే— ఉన్నపళంగా నన్ను తనమీదికి లాక్కుని క్రిందికివేసి గట్టిగా చేతుల్లో బంధించి ముఖంమీద ముఖంపెట్టి— ఊపిరాడనివిధానంలో ముఖం

అంతా ముద్దు పెట్టుకుంటూ.... 'చెప్పు విజయా... అదంతా అబద్ధం అని చెప్పనీ ముందు చెప్పు.... వెంటనే చెప్పు విజయా..."

"మోటతనంఏమిటి...?" ఊపిరాడకపోవడంవల్ల, తప్పించుకోబోతో అన్నాను.

"నాలుగునెలలనించి నీకు దూరంగా ఉన్నందుకు- తపించిపోతోన్నాను...." అల్లరిచేష్టలు చేయసాగారు

ఓ 10 నిమిషాలు చాలు— మళ్ళీ విడాకులగురించి వారు ప్రస్తావించటానికి అందుకని—

"మీరు చిటికిమాటికి ,అన్నీ మరిచిపోయి— మళ్ళీ చిటికి మాటికి అన్నీ గుర్తుకు తెచ్చుకుంటారు" అన్నాను.

"విజయా యిప్పుడు నువ్వేం మాటాడకు... తర్వాత మాటాడుకుందాం...' మహా ఆతృతలో ఉన్నారువారు.

"ప్రభాత్" వారిని నేనలా పిలవటం వారికి చాలా ఇష్టం.

"ఏమిటి— ఏమిటి నా విజయా; చెప్పు... తొందరగా చెప్పు- నన్నిలా ఆపబోక..."

"ఔను. నేను కేవలం మీ విజయనే... కాని మీ విజయకి సంబంధించిన మంచినే మీరుపంచుకుంటారుగా నిజంతోఅంతోచెడుఉంటేపంచుకోరెందుకూ? అప్పుడు మీనించి నేను వేరుగా— మీకెందుకు కనిపిస్తాను?" మీరు చదువుకున్నవారు, సంస్కారవంతులు— ఎంతో ఉన్నతంగా ఉంటారుకదా.... ఈ చిన్న విషయంలో మీరు ఇవన్నీ లేనట్టు ఎందుకుంటారు?" వారు తమ చేష్టలన్నీ ఆపి నా ముఖంలోకి— కాస్సేపు చూస్తోఉండిపోయారు. తర్వాత—

'మనం రేపుదయమే మనింటికి వెళ్లిపోదాం విజయా.... నువ్వులేకపోతే— అది యిల్లులానే వుండదు. నేను ఓ మనిషిలా ఉండను"

"————"

"నువ్వు నా వెంట వస్తావా విజయా?"

"తప్పకండా వస్తాను. మీవెంట ఎక్కడికి రమ్మన్నా వస్తాను. కాని మీరు నాకంటేఉండాలి. మీరూవిడిపోవద్దు— నన్ను విడిపొమ్మనవద్దు. ఈ ఒక్క షరతు మీదయితే— మీరు ఎక్కడికి రమ్మన్నా వస్తాను. నరకానికైనాసరే..."

'అంటే నరకంలో కలిగేలాటి బాధలు కలిగినా నువ్వు నాతోనే ఉంటా

వన్నమాట."

ఔను, అన్నట్టు తలూపాను.

"నరకంకాదు, మనిద్దరం కలిసి స్వర్గమే సృష్టించుకుందాం. ఐతే— ఎంత అవసరంపడ్డా— మళ్ళీ నువ్వీ ఇంటికి రావద్దు. వాడి కళ్ళలో పడొద్దు— వాడు నీతో మాటాడగూడదు... వాడు నా కళ్ళకు కనిపించగూడదు."

"ఇవన్నీ తప్పకుండా చెయ్యొచ్చు. అసంభవమైనవేవీకావు. కాని ఇవన్నీ అవసరమా మీరు బాగా యోచించి చెప్పండి. మీకోసం— మనకోసం మనకు సాధ్య మైనవి ఏవైనా చేసుకోవచ్చు. కాని అమ్మ, నాన్నలదగ్గర మంచివి— చెడువి కార్యాలు జరుగుతాయి— ఇప్పుడు మనం రాకపోయినా సాగుతోంది. కాని అంత తెగింపుకు అవసరం ఏమిటి వాడు ఎవడితోనూ నేను చస్తే మాటాడను— అటు కన్నెత్తి చూడను. కాని వాడు మీ కళ్ళలోగూడా పడొద్దు— అంటే— అతన్ని నేను శాసించగలనా?"

"అది వేరు విజయా...'

"ముందు మీరు వినండి. మీరు నాకు విడాకులిస్తానన్నా మీపై నాకు నమ్మ కంపోలేదు. వేశ్యదగ్గరకు వెళతానన్నా— ఇంకో పెళ్ళి చేసుకుంటానన్నా— మళ్ళీ మీవెంట— ఏదో నమ్మకంతోనే వస్తోన్నానుకదా... ఆ రకం నమ్మకమే— మీకు నాపైగూడా ఉంటేనే నన్ను మీవెంట తీసుకవెళ్ళండి. అప్పుడయితేనే నేను మీ వెంట రాగలుగుతాను. మనస్పర్థలు మనిద్దరికి వచ్చాయి. అడ్జెస్టు కావాల్సింది మనిద్దరం. అంతేకాని— మనకి సంబంధించనివాారెవరకూ అవసరం ఉన్నా లేకపోయినా ఈ విషయం చెప్పి వాళ్ళందర్నీ మనకు అనుకూలంగా నడుచుకొమ్మనిచెప్పటంలో నావరకునాకే ఏమీ అర్థం కనిపించటంలేదండి'

"ప్రతిభ కొడుకుని చూచాక, ఆ రకం పాప— నాకూ కావాలనిపిస్తోంది. విజయా! నీకు సాధ్యమైనంత తొందరగా నాకు బాబునివ్వు. అన్నట్టు— నువ్వు చెప్పింది యధార్థమే అని నన్ను దోచుకోబోయారు.

"హైదాాబాద్ వెళ్ళాక" అన్నాను

"నామీద నమ్మకంలేదా?" ఆశ్చర్యపోయి అడిగారు.

"మీరు నమ్మకంగురించి అడిగారా? నేను మూడ్ గురించి చెప్పాను.'

"చంపావ్‌పో...' అని నవ్వి— తనను తాను సంభాళించుకున్నారు.

# 7

చాలా ఉదయంతోనే లేచి– మేము మొదటి బస్‌కే ప్రయాణంకట్టాం వచ్చే ముందు అమ్మ, నాన్నగాని, అన్నయ్యగాని "ఇంత అకస్మాత్తుగా ప్రయాణం ఏమిటి?" అని అడగలేదు. శుభస్య శీఘ్రం అనుకుని వుంటారు. కనీసం "సాయంకాలమో– మధ్యాహ్నమో వెళ్ళండరా!' అనిగూడా అనకపోవటంలో. నా సుఖంగురించి వాళ్ళ తొందర అర్థమైంది.

మేము ఇల్లు చేరుకునేసరికి ఇంటికి తాళంవుంది.

"ప్రభ ఎక్కడా?" ఆందోళనగా అడిగాను వారిని.

'వెళ్ళిపోయింది.'

'ఎక్కడికీ!? కీచుమంది నా కంఠం.

"ఇంకెక్కడికి– భర్త దగ్గరకు వెళ్ళింది" అని– ఇంటితాళం తెరిచారు. నేను సూట్‌కేస్ పట్టుకుని ఇంటికివెళ్ళాను. అమ్మ వాళ్ళిచ్చిన పళ్ళబుట్ట, ఫలహారంబుట్ట పట్టుకుని వారూ లోపలికి వచ్చారు.

ప్రభ భర్త దగ్గరకు ఎట్లా వెళ్ళింది. అతను వచ్చి తీసుకవెళ్ళాడా? ఈమె వెళ్ళిందా? చాలా ఉత్సాహంగా ఉంది ఈ విషయం తెల్సుకోటానికి, కాని వారు చెప్పంది ఎందుకడగాలి– అవసరంగా అనిపిస్తే– వారే చెబుతారుకదా– అని ఊరుకున్నాను. ఆదివారం కావడంమూలానా వారు ఆఫీసుకి వెళ్ళలేదు. ఇద్దరం కలిసి– ఇల్లు శుభ్రం చేసుకున్నాం. నేను వంట చేసాను ఇద్దరంకలసి భోంచేస్తోన్నప్పుడు–

'ప్రభ ఎలా వెళ్ళిందో తెలుసుకోవటానికి నీకు ఆతృతగా వుందికదూ?" వారే అడిగారు.

"ఎట్లా వెళ్తే ఏం! భర్త దగ్గరకు ప్రభ వెళ్ళగలిగిందిచాలు" అన్నాను. ఎప్పుడో ఓసారి వారే చెప్తారని. వారికి ఏం అనిపించిందో! తనకోసం కలుపుకున్న అన్నంలోనించి ఓ ముద్ద తీసి నా నోట్లో పెట్టి–

"మనం హైద్రాబాద్‌కు వచ్చేశాం విజయా" అన్నారు.

నాకు నోట్లోముద్ద– నమిలిమింగడానికికూడా సిగ్గయింది.

"పిచ్చిమనిషివి... ముందు అన్నం తిను." అన్నారు నవ్వుతూ ఎంతో ఆత్మీయంగా వారు